# నేటి సామాన్యుడు

తెలుగు దినపత్రిక

THE POWER OF COMMON MAN

పబ్లిషర్స్ :- తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 78 | వెల : 2 | పేజీలు : 2 | 26- మార్చి - 2026


# ప్లే క్లౌడ్ ప్రీ ప్రైమరీ స్కూల్లో అంగరంగ వైభవంగా గ్రాడ్యుయేషన్ డే, వార్షికోత్సవం

- ♦అంగరంగ వైభవంగా నిర్వహించిన వేడుకలు
- ♦చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి
- ♦ప్రముఖుల ప్రేరణాత్మక సందేశాలు
- ♦పట్టాభిషేక వాతావరణంలో సర్టిఫికెట్ల ప్రదానం
- ♦తల్లిదండ్రుల భారీ స్పందన










నేటి సామాన్యుడు సూర్యాపేట :జనగాం క్రాస్ రోడ్‌లోని సీతామహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ప్లే క్లౌడ్ ప్రీ ప్రైమరీ స్కూల్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే మరియు వార్షికోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారుల ప్రతిభను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలు హాజరైన వారందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 13వ వార్డు కౌన్సిలర్ కుమారుడు భూక్య మహేష్, న్యూ సిటీ సెంట్రల్ స్కూల్ కరస్పాండెంట్ రామసాని శ్రీనివాస్ నాయుడు, కరస్పాండెంట్ కటకోజు భరత్ పాల్గొని కార్యక్రమాన్ని ఘనతపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల ప్రాథమిక దశలోనే సరైన మార్గదర్శకం అందించడం ద్వారా వారి భవిష్యత్తు పటిష్టంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. చిన్నారుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో పాఠశాలల పాత్ర కీలకమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు, వినూత్న థీమ్‌లతో రూపొందించిన ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. చిన్నారుల ధైర్యం, వేదికపై చూపిన ఆత్మవిశ్వాసం, వారి ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు పట్టాభిషేక వాతావరణంలో గౌన్లు, క్యాప్స్ ధరింపజేసి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ దృశ్యాలు తల్లిదండ్రులకు ప్రత్యేక ఆనందాన్ని కలిగించాయి. తమ పిల్లలు విద్యా జీవితంలో తొలి విజయాన్ని సాధించడం చూసి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ విద్యా భారతి మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పాఠశాల కృషి చేస్తున్నదని తెలిపారు. ఉపాధ్యాయులు మంజుల, సఫియా విద్యార్థులలోని ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషించారని అభినందించారు. అదనంగా రామన్ కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ పచ్చిపాల వెంకన్న, ఎంఎస్ రెడ్డి స్కూల్ కరస్పాండెంట్ చామకూరి శ్రీనివాస్, ద శ్లోకా స్కూల్ కరస్పాండెంట్ మారం వెంకట్ రెడ్డి, ప్రతిభ కాలేజ్ ప్రిన్సిపల్ సత్యంబాబు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు, బంధువులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకకు మరింత వన్నె తెచ్చారు. చిన్నారుల ప్రతిభను చూసి వారు ప్రశంసలు కురిపించారు. మొత్తంగా ఈ గ్రాడ్యుయేషన్ డే మరియు వార్షికోత్సవ వేడుకలు విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చి, వారికి మరింత ప్రోత్సాహాన్ని అందించిన విజయవంతమైన కార్యక్రమంగా నిలిచాయి.



# ఇమామ్ మరియు మౌజన్ ల గౌరవ వేతనాన్ని పెంచాలి

## ప్రభుత్వానికి విజ్ఞప్తి. ఆవాజ్ కమిటీ రాష్ట్ర సభ్యులు షేక్ జహంగీర్

నేటి సామాన్యుడు సూర్యాపేట : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమాజంలో ఆధ్యాత్మిక మార్గదర్శకులుగా, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచే వారు ఇమాములు మరియు మౌజన్ లు. ఐదు పూటల నమాజ్ నిర్వహించడం, మసీదుల నిర్వహణను పర్యవేక్షించడంతో పాటు సామాజిక విలువలను పెంపొందించడంలో వీరి పాత్ర ఎంతో కీలకమైనది. మసీదులలో ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న ఇమామ్ మరియు మౌజన్ ల ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, పెరుగుతున్న నిత్యవసర ధరల దృష్ట్యా వీరికి అందుతున్న గౌరవ వేతనం ఏమాత్రం సరిపోవడం లేదనేది చేదు నిజం. ప్రస్తుత పరిస్థితులు - సవాళ్లు. తెలంగాణ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది ఇమామ్ మరియు మౌజన్ లకు నెలకు రూ, 5000/- గౌరవ భృతి అందజేస్తుంది. మసీదులలో నిరంతరం సేవలందించే వీరు, పూర్తిగా దీనిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గత కొన్నేళ్లుగా పెరుగుతున్న ధరలు, అద్దెలు, పిల్లల చదువులు మరియు వైద్య ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటే, ఈ 5000/- రూపాయలతో కుటుంబ పోషణం భారంగా మారింది. కావున తక్షణమే తెలంగాణ ప్రభుత్వము పెంచే విధంగా చొరవ చూపాలని ఆవాజ్ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది. వేతన పెంపు ఎందుకు అవసరము ?1) ఆర్థిక భద్రత : సమాజానికి సేవ చేసే వారికి కనీస ఆర్థిక భద్రత కల్పించడం, ప్రభుత్వము మరియు సమాజం బాధ్యత. గౌరవప్రదమైన వేతనం ఉంటేనే వారు మానసిక ప్రశాంతతతో తమ విధులను నిర్వహించగలరు. 2) ధరల పెరుగుదల : గత కొన్నేళ్లుగా గ్యాస్, పెట్రోలు మరియు నిత్యవసర వస్తువుల ధరలు రెట్టింపు అయ్యాయి. కానీ వేతనాలు మాత్రం మార్పు రాలేదు. 3) సకాలంలో చెల్లింపులు : కేవలం వేతనం పెంపు మాత్రమే కాకుండా, ప్రతి నెల ఒకటో తేదీనే నేరుగా వారి ఖాతాలో జమ అయ్యేలా చూడాలి. బకాయిల సమస్య లేకుండా చూడటం కూడా ఎంతో ముఖ్యం. పక్కన ఉన్న తెలుగు (ఆంధ్రా) రాష్ట్రం ఇమామ్ మరియు మౌజన్ ల గౌరవ భృతి అప్పటికప్పుడు సమీక్షిస్తూ పెంచుతున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం లో కూడా కనీసం రూ. 15,000/- వరకు వేతనాన్ని పెంచాలని ఆవాజ్ కమిటీ కోరుతుంది. ఆవాజ్ కమిటీ ప్రధాన డిమాండ్లు :- 1) సమాజానికి దిశా నిర్దేశం చేసే ఈ సేవకులకు కనీసం 15 వేల వరకు గౌరవ వేతనాన్ని పెంచాలి. 2) ప్రతినెల 1 వ తేదీనే నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయాలి. 3) పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలి. 4) ఇమామ్ మరియు మౌజనులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు మరియు ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ పథకాల్లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి. మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచే తెలంగాణ రాష్ట్రంలో ఆధ్యాత్మిక సేవకులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించాలి. వక్ఫ్ బోర్డు ఆదాయ మార్గాలను మెరుగుపరిచి లేదా బడ్జెట్ లో ప్రత్యేక కేటాయింపులు చేయడం ద్వారా ఇమాము మరియు మౌజన్ ల వేతనాలను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తద్వారా వేలాది కుటుంబాలకు ఊరట లభిస్తుందని ఆవాజ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి.



# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన అమ్మ ఫౌండేషన్

## డాక్టర్ పీర్ల కృష్ణా బాబు ఆధ్వర్యంలో రూ.7000 సహాయం



నేటి సామాన్యుడు బ్యూరో : కోయ వీరాపురం గ్రామంలో ఓ నిరుపేద కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ అండగా నిలిచింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందడంతో, ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. కుటుంబానికి ఆదారంగా ఉన్న వ్యక్తి మరణంతో భార్య, పిల్లలు అనాథలయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని తెలుసుకున్న డాక్టర్ పీర్ల కృష్ణా బాబు సార్ తక్షణమే స్పందించి, దుర్గారావు అన్న గారి సహకారంతో సహాయ కార్యక్రమాన్ని చేపట్టారు. అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.4000 విలువైన నిత్యావసర సరుకులు అందజేశారు. అదనంగా, రూ.3000 నగదు ఆర్థిక సహాయం కూడా అందించి, కుటుంబానికి కొంతమేర ఉపశమనం కలిగించారు. ఈ సహాయం అందుకోవడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, స్థానిక నాయకులు డాక్టర్ పీర్ల కృష్ణా బాబు గారి సేవా స్ఫూర్తిని కొనియాడారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత పెరగాలని ఆకాంక్షించారు. ఇలాంటి సంక్షోభ సమయంలో ముందుకు వచ్చి సహాయం చేయడం ద్వారా అమ్మ ఫౌండేషన్ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకుంది. భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి సహాయం అందిస్తూ ముందుకు సాగుతామని నిర్వాహకులు తెలిపారు.

# వినియోగదారుల మన్ననలను పొందాలి



నేటి సామాన్యుడు సూర్యాపేట : వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించి వారి మన్ననలను పొందాలని ప్రముఖ రియల్ ఎస్టేట్ శంకరాచారి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ సమీపంలో అని మొబైల్ షాపును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలన్నారు.యువత ప్రైవేట్ రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్ నాయుడు, నిర్వాహకులు బి సురేష్, అజయ్, నరేష్, శ్రీకాంత్, మధు, వీరేష్, విజయ్, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి సామాన్యుడు తెలుగు దినపత్రిక THE POWER OF COMMON MAN
26- మార్చి - 2026

# మేరీ మదర్ స్కూల్ లో గ్రేడేషన్ డే సెలబ్రేషన్




నేటి సామాన్యుడు నాగారం: నాగారం మండల కేంద్రం లో ఫణిగిరి గ్రామంలో మేరీ మదర్ ఆఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరుగుతున్నటువంటి గ్రాడ్యుయేషన్ సెలబ్రేషనుకు ముఖ్య అతిథులుగా నాగారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ చిరంజీవి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు మరియు విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉపాధ్యాయులు చెప్పినటు చదువు కుంటూ చదువుల్లో క్రీడల్లో రాణిస్తూ నాగారం మండల కేంద్రంలోని ఉత్తమ పాఠశాలగా ఉండాలన్నారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు సిల్డ్స్ అందించారు ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం కరస్పాండెంట్ రినా క్షివర్ హెడ్మాస్టర్ సిస్టర్ రోజు మేరీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ పథకం సద్వినియోగం చేసుకోవాలి

నేటి సామాన్యుడు ( మోత్కూర్) ఎస్సీ కార్పొరేషన్ 2025- 26 సంవత్సరం కి సంబంధించి యాక్షన్ ప్లాన్ దరఖాస్తు ఫారాలు స్వీకరణతేదీ 02-04-2026 వరకు పొడిగించబడినందున మోత్కూర్ మండలంలోని అందరూ షెడ్యూల్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు వ్యవసాయదారులు అందరికీ తెలియజేయునది ఏమనగాఎస్సీ యాక్షన్ ప్లాన్ పథకం2025-26 కింద విద్యుత్ ద్విచక్ర వాహనాలు (ఈవి టు వీలర్ ) విద్యుత్ మూడు చక్రాల వాహనాలు (ఈవి త్రి వీలర్ )సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ మరియు వ్యవసాయ సంబంధిత పరికరాలకు సంబంధించి అర్హులైన వారందరూ ఆన్లైన్ ద్వారా తేదీ 02-04- 2026 లోగా ఆల్ లో నమోదు చేసుకొనిఆన్లైన్ దరఖాస్తు జిరాక్స్ కాపీని క్యాస్ట్ సర్టిఫికెట్ఇన్కమ్ సర్టిఫికెట్ఆధార్ కార్డ్ పాన్ కార్డ్ బ్యాంక్ పాస్ పుస్తకం 2 పాస్ ఫోటోలతో కలిపి ఎంపీడీఓ ఆఫీస్ ఆఫీస్ మోత్కూర్ లో సమర్పించాలని ఈ సందర్భంగా తెలియజేశారు

## కేజీబీవీని తనిఖీ చేసిన మోత్కూర్ తాసిల్దార్ పిజ్యోతి

నేటి సామాన్యుడు ( మోత్కూర్) మోత్కూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం రోజున తహసిల్దార్ పి. జ్యోతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిస్టోర్ రూమ్ లోని కూరగాయలుబియ్యాన్ని పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పదోతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులతో మాట్లాడి సలహాలు సూచనలు చేసి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. చేశారు. భోజనం బాగుందా అని ఏమైనా ఇబ్బందులు ఉన్నాయ అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఎస్ ఓ యాదమ్మ మరియు సి ఆర్ టి గణిత ఉపాధ్యాయురాలు సిహెచ్ లక్ష్మీభాయ్ ఉన్నారు.

# సూర్యాపేట జిల్లా సమీక్ష సమావేశం



నేటి సామాన్యుడు సూర్యాపేట : సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు గారి సమక్షంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో పార్లమెంట్ పరిధిలో ఏప్రిల్ 14 ప్రపంచ మేధావి ఆధునిక భారతదేశ పితామహుడు భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సభను విజయవంతం చేయాలని బాబాసాహెబ్ నిజమైన వారసులు తండ్రి కాన్సిరాం గారు నిర్మించిన పార్టీ సమస్త హక్కులు కోల్పోయిన జాతులకు రాజ్యాధికారం రుచి చూపించి బహుజన సమాజ్ పార్టీ మనకు అందించడం జరిగింది.భారతదేశంలోని ప్రజలందరి హక్కులు ఆత్మగౌరవం అధికారం కోసం పోరాటం చేస్తున్న బావి భారత ప్రధాని అక్క మాయావతి గారు నాయకత్వం బలపరుస్తు,తెలంగాణ రాష్ట్రంలో సామాజిక పరివర్తన ఉద్యమాన్ని కొనసాగిస్తున్నా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ ఇబ్రం శేఖర్ అన్న గారి నాయకత్వం నడవాలని కోరుకుంటూ ఏప్రిల్ 14న జరిగే సభను విజయవంతం చేయాలని జిల్లా సమక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్,విశిష్ట అతిధులుగా జోనల్ ఇన్చార్జి ప్రభు కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నికల సమన్వయకర్త మంచాల శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంటు బాధ్యులు మామిడి స్టాలిన్, జిల్లా కార్యదర్శి బాబురావు, కోదాడ అసెంబ్లీ అధ్యక్షులు వీరస్వామి, తుంగతుర్తి అసెంబ్లీ అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్,రేపటి అసెంబ్లీ అధ్యక్షులు చింత నవీన్, తుంగతుర్తి అసెంబ్లీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు ఎర్ర నరసయ్య గారి జ్ఞాపకార్థంగా గ్రామ పంచాయతీ కి ఫ్రీజర్ బాక్స్ బహూకరణకరణ చెసిన సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి



నేటి సామాన్యుడు నాగారం: నాగరం మండల కేంద్రంలోని పనిగిరి గ్రామంలో కీర్తిశేషులు ఎర్ర నరసయ్య గారి జ్ఞాపకార్థంగా గ్రామంలో ప్రజలు ఎవరైనా మరణిస్తే ప్రిజర్ బాక్స్ కోసం ఇబ్బంది పడుతున్నారు అని గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు వారి తండ్రి ఎర్ర నర్సయ్య గారి జ్ఞాపకార్థంగా సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి గారు తమ సొంత ఖర్చులతో 53000/- వేల రూపాయలతో గ్రామపంచాయతీలో ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ప్రిజర్ బాక్స్ బహుకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వట్టే సురేష్, ఉపసర్పంచ్ వల్లాల భాను ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పానగంటి నరసింహారెడ్డి, నాతో వెంకన్న విద్యాసాగర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రామిరెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ లక్ష్మీకాంత్, వార్డ్ మెంబర్స్ మనోజ్, బాబురావు, బాలరాజ్, విమలమ్మా,మరియు తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# కదంతొక్కిన కలం కార్మికులు



నేటి సామాన్యుడు హైదరాబాద్: జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅఃడ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా, నిధులు కేటాయించకుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతం ఇవ్వలేకపోయిందని ఆయన దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడు జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్లు బండి విజయకుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపూరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు జగదీశ్వర్,కృష్ణమాచారి, ఎర్రమిల్లి రామారావు, రాష్ట్ర నాయకులు కే. పాండురంగారావు, పొట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ రఫీ, పద్మనాభరావు, ఉమామహేశ్వరరావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి, కో- కన్వీనర్లు ఆర్.శ్రీనివాస్ గౌడ్, సంతోష్, బ్రహ్మం,మహిళా నాయకులు సాజిదా, మంజులారెడ్డి, శివపార్వతి, సుస్మిత, తీగవరపు శాంతి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.

# వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

నేటి సామాన్యుడు ( మోత్కూర్ ) 2024--25 ఖరీఫ్ కాటన్ సీజన్లో డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేసిన అభ్యర్థులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని బుధవారం రోజున డీఈవోలు జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఈ సమస్యను వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మోత్కూర్ పరిధిలోని కాటన్ జిన్నింగ్ మిల్లుల్లో తాత్కాలిక డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేసిన వారికి ఇప్పటివరకు జీతాలు చెల్లించలేదని వారు తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే జిల్లా మార్కెటింగ్ అధికారి బోనగిరి స్పందిస్తూ ఈ విషయం తనకు తెలియదని, ఈ ఏడాది బిల్లుల మాత్రమే నేను చేశానని గత ఏడాది సంబంధించిన బిల్లులు నాకు ఇప్పటివరకు మార్కెట్ కమిటీ నుంచి సమాచారం అందలేదని తెలిపారు. అంతేకాకుండా దీనిపై డిఇఓలు మార్కెట్ కార్యదర్శిని అడగగా వారు మేము బిల్లులు పంపించామని కావాలంటే దానికి సంబంధించిన వివరాలను అందిస్తామని చెప్పారు. దీనిపై డీఈవోలు అభ్యంతరం వ్యక్తం చేస్తూఅధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకొని తమకు రావాల్సిన పెండింగ్ వేతనాలు చెల్లించాలని డీఈవోలు ఈ సందర్భంగా కోరుతున్నారు.

## నేడు మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం విగ్రహావిష్కరణ

నేటి సామాన్యుడు ( మోత్కూర్) ధర్మం బిక్షం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి నేడు గురువారంరోజున ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు గీత పనివారలసంఘం జాతీయ అధ్యక్షులు మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం విగ్ర ఆవిష్కరణ జరుగుతున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం లు పాల్గొనుచున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య మండల అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ పిలుపునిచ్చారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత



నేటి సామాన్యుడు,రామకృష్ణాపూర్ : అనారోగ్య కారణంతో మృతి చెందిన సుర చెన్నమల్లు కుటుంబానికి స్థానిక ఒకటో వార్డు యువత ఆర్థిక చేయూత నందించారు. బుధవారం మృతిని కుటుంబ సభ్యులకు రూ 20 వేల నగదు అందించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, మల్లయ్య ,సతీష్,శ్రీనివాస్,కుమారస్వామి,బాలాజీ పాల్గొన్నారు.

## చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహించాలి



### ఎమ్మెల్యే కోవా లక్ష్మీ

నేటిసామాన్యుడు, రామకృష్ణాపూర్ : వాయిదా పడిన క్యాతన్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్ ఎన్నికను కోర్టు ఆదేశాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ అన్నారు. ఎన్నిక సందర్భంగా ఆమెపై కేసు నమోదు చేయగా కోర్టు ఆదేశాల మేరకు బుధవారం ఆర్కేపీ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్. హెచ్.ఓ ఎస్సై శ్రీధర్ ముందు హాజరై సంతకం చేశారు. పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్,రామిడి కుమార్,తిరుపతి రెడ్డి,శంకర్,సమ్మయ్య,లక్ష్మీకాంత్, దినేష్,సాగర్,అరుణ్,సురేష్ పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు



### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నేటిసామాన్యుడు,మంచిర్యాల : మంచిర్యాల: జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు, తెగల అభివృద్ధికి చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. నస్పూర్లో జరిగిన ఎస్సి, ఎస్టిఅట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అట్రాసిటీ కేసులను వేగంగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. 2023 డిసెంబర్ వరకు నమోదైన కేసుల్లో రూ. 1.34 కోట్లు నష్టపరిహారం చెల్లించినట్లు వెల్లడించారు.